# మంథనిలో విద్యారంగ అభివృద్ధికి కృషి





వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్ ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 12 సెప్టెంబరు, 2025 | పేజీలు :08

# 'మెటా ఫండ్' పేరిట భారీ మోసం

## నలుగురు నిందితుల అరెస్టు




**ప్రజాపక్షం/కరీంనగర్:**కరీంనగర్ జిల్లాలో 'మెటా ఫండ్' లనే ఆన్‌లైన్ ట్రేడింగ్ కంపేనీ పేరుతో ప్రజలను మోసగించిన కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుని కోసం గాలింపు కోనసాగుతందని పోలీసులు పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...హైదరాబాద్ కు చెందిన వరాల లోకేశ్వర్ రావు అనే వ్యక్తి మెటాఫండ్ పేరుతో ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో డబ్బులు పెడితే మూడు రేట్లు లాభం వస్తుందని ప్రజలను నమ్మబలికాడని తెలిపారు. అతడితో చేతులు కలిపి కరీంనగర్ కు చెందిన బూర శ్రీధర్, తులసి ప్రకాశ్, దాసరి రమేష్, దాసరి రాజులు మోసంలో బాగస్వాములయ్యారని తెలిపారు. వీరంతా కలిసి 8 మంది బాధితుల నుండి 54 లక్షల 65 వేల రూపాయలను వసూలు చేశారని, సేకరించిన డబ్బును తమ స్థానిక శ్రీరామ టింబర్ డిపోలో తీసుకొని, బాధితులకు నకిలీ ఐడిలను సృష్టించి మోసం చేసినట్లు గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి కరీంనగర్ కు చెందిన నిందితులు బూర శ్రీదర్, తులసి ప్రకాష్, దాసరి రమేష్, దాసరి రాజులను అరెస్టు చేసి కోర్టు ఉత్తర్వుల మేరకు జైలుకు తరలించినట్లు తెలిపారు.ఈ మోసానికి ప్రధాన సూత్రదారయిన వరాల లోకేశ్వర్ రావు పరారీలో ఉన్నాడని, త్వరలోనే పట్టుకుంటామని, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని పోలీసులు తెలిపారు.సాధారణ ప్రజలు ఇటువంటి 'మూడురేట్లు లాభం' ఇన్వెస్టు మెంట్ స్కీంలు' నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ వంటి మోసపూరిత పథకాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు తెలిపారు. ఈ కేసు ఛేదించి నిందితులను పట్టుకోవడంలో కృషి చేరసిన సీసీఎస్ ఇన్ స్పెక్టర్ ఆర్. ప్రకాశ్, ఎస్సైలు తోట తిరుపతి, నేరెళ్ల రమేష్, హెడ్ కానిస్టేబుల్ హసన్, కానిస్టేబుల్ అనిల్, ఖలీఫాలను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

**ప్రజాపక్షం/ముత్తారం:**గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కృత్రిమ మేధతో ఉన్నత విద్య అందించబడుతుందని మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు అన్నారు.గురువారంపెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు పర్యటించారు. మంత్రి పర్యటనలో భాగంగా ఫైబర్ అనేక విద్య నైపుణ్యంలో ముందుకు సాగాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులకే కాకుండా ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు కూడా టి ఫైబర్ తో చెడు అలవాట్లకు వెళ్లకుండా పై చదువుల కోసం వినియోగించుకోవాలని అన్నారు. ప్రపంచ స్థాయిలో గ్రామ మేధవులుగా నిలవాలని సూచించారు.అదేవిధంగా రైతులు ఇబ్బందులు

# సాంకేతికంలో ముందంజలో అడివి శ్రీరాంపూర్

* కృత్రిమ మేదతో ఉన్నత విద్య
* రైతులకు నిరంతర విద్యుత్తు అందించేందుకు సబ్ స్టేషన్లు
* నిరుపేదలకు గూడు కల్పించడమే కాంగ్రెస్ లక్ష్యం
* ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్
* అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు

ధర్యాపూర్ గ్రామంలో పోతారం,ధర్యాపూర్ గ్రామాలకు సంబంధించిన 2కోట్ల 80 లక్షల రూపాయల వేయంతో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. అనంతరం అడవిశ్రీరాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏ ఐ టెక్నాలజీతో కంప్యూటర్ కార్యాలయంను సందర్శించి విద్యార్థితో ఏ ఐ టెక్నాలజీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు సాంకేతికత పరంగా వారికి ఉన్న నైపుణ్యాన్ని బయటికి తీసుకుని వచ్చేందుకు అడవిశ్రీరాంపూర్ ఏర్పాటు చేసిన ఏ ఐ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు.ముత్తారం మండల విద్యార్థిని విద్యార్థులకు ఏ ఐ ద్వారా భావితరాలకు విజ్ఞాన నిలయంగా గ్రామీణ ప్రాంతం నిలవాలని కృషి చేస్తున్నామని అన్నారు. స్థానికంగా ఉన్న పిల్లలకు కింది స్థాయి నుంచి సంపూర్ణ పరిజ్ఞానం అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మన జిల్లా పరిధిలో ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఏఐ, టి




ఎదురుకోవద్దనే ఉద్దేశ్యంతో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీ ఫైబర్ అధికారులు, ఆర్.డి.ఓ.సురేష్, తహసీల్దార్ మధుమోహన్, ఎంపీడివో సురేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,పి ఏ సి ఎస్ చైర్మన్ యాదగిరి రావు, ఏ ఎం సి చైర్మన్ వైనాల రాజు వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, గాథం శ్రీనివాస్, అల్లం కుమార్ కొల విజయ్, గోవిందుల పద్మ, తోపాటు,అధికారులు, ప్రజా ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాలతో జ్ఞానం పెరుగుతుంది

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్




**ప్రజాపక్షం/మంచిర్యాల:** పుస్తకాలతో జ్ఞానం పెరుగుతుందని, చదువుతో మనలో ఆలోచనా శక్తి, చైతన్యం పెంపొందుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ తెలిపారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తా వద్ద నవచేతన విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మొబైల్ పుస్తక ప్రదర్శన అమ్మకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు సమాజానికి మార్గదర్శకాలు అవుతాయని, పుస్తకాలతో వ్యక్తి తన ఆలోచనలను విస్తరించుకోవచ్చని, కొత్త విలువలను అలవర్చుకోవచ్చని అన్నారు. ప్రదర్శనలో తాను భారత రాజ్యాంగ పుస్తకాన్ని కొనుగోలు చేసి ప్రారంభించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ పుస్తకాల ద్వారా సమాజంపై అవగాహన పెరుగుతుందని, యువత ఎక్కువగా చదువును అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు మాట్లాడుతూ పుస్తకాలు మన జీవితాన్ని స్ఫూర్తిదాయకంగా మార్చగలవని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు, మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లింపులు



## కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

**ప్రజాపక్షం/నిజామాబాద్:**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. నవీపేట మండలం సిరన్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ గురువారం పరిశీలించారు. లబ్ధిదారులను కలిసి ఇంటి నిర్మాణాలకు ఏమైనా ఇబ్బందులున్నాయా అని ఆరా తీశారు. గ్రామంలో 93 మందికి ఇళ్లు మంజూరు కాగా 69 గ్రౌండింగ్ అయ్యాయని 12 ఇళ్లు స్లాబ్ దశలో ఉన్నాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మిగతా 24మంది కూడా ఇళ్లను నిర్మించుకునేలా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఇంటి నిర్మాణ దశలను అనుసరిస్తూ లబ్ధిదారులకువెంటాదివెంట బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. ఏమైనా సాంకేతిక ఇబ్బందులుంటే అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బిల్లుల చెల్లింపులలో జాప్యం జరగకూడదన్నారు. లబ్ధిదారులకు సెర్ప్ ద్వారా రుణాలు మంజూరయ్యేలా చొరవ చూపాలని హితవు పలికారు. ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేవలం రవాణా, కూలీల వేతనాలను మాత్రమే లబ్ధిదారులు చెల్లిస్తే ఇసుక ఉచితంగా సమకూర్చటం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ నవీపేట ఎంపీడీ, తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిపై సంబంధితఅధికారులతో సమీక్ష జరిపారు. కొత్తగా మంజూరీలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా తోడ్పాటునందించాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్‌తో కలిసి భూభారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలపై కలెక్టర్ సమీక్ష జరిపారు. సాదా బైనామా అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించాలని క్షేత్రస్థాయి విచారణ నిర్వహిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్ వెంకటరమణను ఆదేశించారు. కలెక్టర్ వెంట హౌసింగ్ పీడీ పవన్‌కుమార్, ఎంపీడీ నాగనాథ్, సిరన్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయిలు ఉన్నారు.

## ఎంపి నిధుల నుంచి బోర్‌వెల్



**ప్రజాపక్షం/వీణవంక:**వీణవంక మండలం కనపర్తి గ్రామంలోని ఎల్లమ్మ గుడి నందు కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తమ ఎంపి ల్యాండ్స్ నిధుల నుంచి కనపర్తి ఎల్లమ్మ నందు బోర్‌వెల్ వేయించారు. మోటార్ ఫిట్ చేసి నడిపించారు. అందుకు బండి సంజయ్‌కు గ్రామస్తులు, బిజెపి నాయకులు, దేవస్థానం కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్, కనపర్తి గ్రామ బూత్ అధ్యక్షుడు చేతి వెంకటేశ్వర్లు, పత్తి శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శులు బంగారు అభిలాష, కొయ్యడ శ్రీనివాస్, పర్లపల్లి అనిల్, అల్లపురెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, పత్తికొండల్ రెడ్డి, చిట్టిరెడ్డి కొండాల్‌రెడ్డి, బంగారు సారయ్య, చేతి యాదగిరి ,పంజాల అనిల్, బుదుదల ప్రకాష్, పాల్గొన్నారు.

## 'మెగా హెల్త్ క్యాంపు'



**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి మండలంలోని వెదురుగట్ట గ్రామంలో గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఎక్స్‌రే, 2డి ఎకో, ఇసిజి వంటి పరీక్షలు చేశారు. సీజనల్‌గా వచ్చే విష్యజ్వరాలు, వ్యాధులు పెరుగుతున్న కారణంగా ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారి డా.శ్రీకీర్తన సూచించారు. జ్వరం, జలుబు, ఇతర ఆరోగ్య సమస్యలుంటే వెంటనే చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి పరీక్షించుకోవాలన్నారు. గర్భిణి స్త్రీలకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. గత తొమ్మిది నెలల్లో దాదాపు 27 సాధారణ ప్రసవాలను ఆస్పత్రిలో విజయవంతంగా పూర్తి చేశామన్నారు. 13 సంవత్సరాలు పైబడిన ప్రతి బాలికలు, మహిళలు ఆరోగ్య మహిళా ప్రోగ్రాంకు వచ్చి ఆరు నెలలకోసారి హెల్త్ స్క్రీనింగ్ చేసుకోవాలని కోరారు. సిహెచ్‌వో వెంకటస్వామి, సూపర్‌వైజర్ శ్రీదేవి,జకీర్ హుస్సేన్‌తదితరులున్నారు.

## చౌక ధరల దుకాణం ఎస్సీలకు కేటాయించాలి

### తహసీల్దార్‌కు వినతి పత్రం

**ప్రజాపక్షం/వీర్నపల్లి:**మండల కేంద్రంలోని గర్జనపల్లి గ్రామం రెండవ చౌక ధరల దుకాణంను ఎస్సీలకు కేటాయించాలని గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్‌కు గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా యువజన సంఘం అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ మాట్లాడుతూ మండలంలో ఎస్సీ కేటగిరికి సంబంధించి ఒక్క రేషన్ షాప్ కూడా లేదని, ఎస్సీ జనాభా అధికంగా ఉన్న గర్జనపల్లిలో ఒక షాప్‌ను ఎస్సీలకు మాత్రమే కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు గజ్జెల రెడ్డి, ప్రధాన కార్యదర్శి దావ పోచయ్య, సభ్యులు దోమకొండ భూమరాజు, గజ్జెల భూమరాజు, లింగంపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య




**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశంలోబిజెపి సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య తెలిపారు. పెద్దపల్లిలో బుధవారం రాత్రి బిజెపి జిల్లా కార్యాలయంలో సేవా పక్వాడ కన్వీనర్లు, కో కన్వీనర్లతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ కొమురయ్య మాట్లాడారు. ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని, బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా పక్వాడ కార్యక్రమం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. 15 రోజులపాటు జరిగే సేవ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలు, రక్తదానం, ఆరోగ్య శిబిరాలు, మేధావుల సదస్సులు, మోదీ జీవితంపై ప్రదర్శనలు, క్రీడా పోటీలు, చిత్రలేఖనం పోటీలు, సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. సమావేశంలోబిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, కందుల సంధ్యారాణి, కన్వీనర్లు, కో కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ కొమురయ్యను నాయకులు ఘనంగా సత్కరించారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలని వినతి

**ప్రజాపక్షం/ముత్తారం :** గత నాలుగు సంవత్సరాలుగా ఇంటర్ డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ కోర్సులు చదివే విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్, ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని జార్జి రెడ్డి పి. డి.ఎస్.యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు రత్నం రమేష్ నరేష్ లు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందరికీ విద్యా అందించాలని ఉద్దేశంతోటి గత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ పథకం వలన ఎంతోమంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత కొలువులు సాధించారు. కానీ గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంలో తీవ్ర జాప్యం జరగడం వలన ఎంతో మంది విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉంది. దాదాపుగా 8000 కోట్ల రూపాయలు బకాయిలు ఉండడం వలన ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడం వలన పై చదువులకు దూరమయ్యే పరిస్థితి ఉంది. కావున ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు సంబంధించిన ఫీజు బకాయిలను విడుదల చేయడంలో ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి చొరవ తీసుకొని విడుదల చేయడా నికి కృషి చేయాలని కోరారు.

## ఎస్‌జిఎఫ్ జోనల్ స్థాయి క్రీడల్లో ఐపిఎస్ విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:**మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మూడు రోజులపాటు జరిగిన జోనల్ స్థాయి క్రీడల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. సుల్తానాబాద్ జోనల్ ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో అండర్ 14,17 బాలికలు మొదటి బహుమతి, అండర్ 14,17 బాలురు మొదటి బహుమతి, వాలీబాల్ పోటీలలో అండర్ 14,17 బాలికలు మొదటి బహుమతి సాధించగా, అండర్ 17 బాలురు మొదటి బహుమతి సాధించారు. అలాగే ఖోఖో పోటీలలో అండర్ 14,ఇయర్స్ బాలికలు మొదటి బహుమతి గెలుపొందగా అండర్17 ఇయర్స్ బాలికలు మొదటి బహుమతి గెలుపొందారు. అథ్లెటిక్స్ అండర్ 14 బాలుర విభాగంలోఏం సంప్రీత్ 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి బహుమతి,200 మీటర్లలో రెండవ బహుమతి, జి హర్ష వర్ధన్ 600 మీటర్ల పరుగు పందెంలో రెండవ బహుమతి, అండర్ 17 బాలుర విభాగంలో 400 మీటర్ పరుగు పందెంలో బ్రాంచ్ మెడల్ సాధించారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణప్రియా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబ రిచి రాణించాలని క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికంగా, శారీరకంగా ఆరోగ్యకరంగా దృఢంగా తయారవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,శివ, సతీష్,మమత,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## టిజిపిఎస్‌సి చైర్మన్, సభ్యులు వెంటనే రాజీనామా చేయాలి

### బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైందని, నైతిక బాధ్యత వహిస్తూ టిజిపిఎస్‌సి చైర్మన్,సభ్యులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద నిరుద్యోగులతో కలిసి పోలీసుల నిర్బంధం మధ్య ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అడిగే వారిని అరెస్టులు చేయడం కాదని, గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జీవో నెం 29 రద్దు చేసి జీవో 55ను ఇంప్లిమెంటేషన్ చేయాలన్నారు. గ్రూప్ 1 పరీక్షను రద్దు చేసి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలకు బాధ్యత వహించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టిజిపిఎస్‌సి చైర్మన్, కమిషన్ అధికారులు వెంటనే రాజీనామా చేయాలని కోరారు. లేని పక్షంలో ప్రభుత్వం యుద్ధం చేయక తప్పదని, గ్రూప్ 1 అభ్యర్థులకు న్యాయం జరిగేంత వరకు బిఆర్ఎస్‌వి పోరాటం ఆపదని హెచ్చరించారు. బిఆర్ఎస్‌వి శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జి చుక్క శ్రీనివాస్, నగర అధ్యక్షుడు బొంకూరి మోహన్, బిఆర్ఎస్ యూత్ కరీంనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు గంగాధర చందు, రాష్ట్ర నాయకులు బందారపు అజయ్ కుమార్‌గౌడ్, ఆరె రవి గౌడ్, నారదాసు వసంత రావు, పటేల్ శ్రావణ్‌రెడ్డి, సోమిరెడ్డి నరేష్ రెడ్డి, ఒడ్నాల రాజు, అఫ్రోజ్, అవినాష్, సోహెల్, సైఫ్, ప్రశాంత్, పదం సిద్దు, లింగాల సాయికిరణ్, ఉప్పు మనోజ్, శ్యామ్, అక్షయ్ తదితరులున్నారు.

## అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఏర్పాటు

**ప్రజాపక్షం/చొప్పదండి:**మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామ అంబేద్కర్ సంఘం నూతన కమిటీని ఎన్నికల ప్రక్రియ ద్వారా గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మోదుంపల్లి మహేష్ (చక్రి) ఎన్నికైనట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా చిలుమూల మహేష్, ఉపాధ్యక్షులుగా వద్దూరి అజయ్, సంయుక్త కార్యదర్శిగా చాతర్ల ప్రవీణ్, సాంస్కృతిక కార్యదర్శి మోదుంపల్లి ఉదయ్, ప్రచార కార్యదర్శిగా శివయ్య, కోశాధికారి అజిత్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షుడు చక్రి మాట్లాడుతూ ఆర్నకొండ గ్రామ అభివృద్ధిలో అంబేద్కర్ సంఘం కృషి ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. సంఘం అభివృద్ధికి, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని, అందుకు గ్రామ ప్రజల, సంఘం సభ్యుల సహకారం అందించాలని కోరారు. తన నియామకానికి సహకరించిన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సంఘం నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులున్నారు.

## ఆటోడ్రైవర్‌ను సన్మానించిన సిపి



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:**గత ఆదివారం కరీంనగర్‌లోని ఓ మహిళ ఆటోలో మరిచిపోయిన నాలుగు తులాల బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగ్‌ను తిరిగి ఇచ్చి నిజాయితీ చాటుకున్న తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కనకం రాజేందర్(40)ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ అభినందించి సన్మానించారు. వేములవాడ నుంచి కరీంనగర్‌కు వచ్చిన ఒక మహిళ గీతాభవన్ వద్ద ఆటో దిగి ఆసుపత్రికి బయలుదేరిన క్రమంలో తన బ్యాగ్‌ను ఆటోలో మరిచిపోయింది. బ్యాగ్‌ను గమనించిన ఆటో డ్రైవర్ రాజేందర్ వెంటనే ఆమెను దింపిన స్థలానికి తిరిగి వెళ్లి బ్యాగ్‌ను అప్పగించారు. బ్యాగ్‌లో నాలుగు తులాల బంగారు ఆభరణాలు, కొంత నగదు ఉన్నట్లు సదరు మహిళ తెలిపారు. తన కుటుంబంలో ఒకరు అనారోగ్యంతో ఉన్నందున ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టడానికి తీసుకెళ్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ రాజేందర్ నిజాయితీని గుర్తించిన కరీంనగర్ సిపి గౌష్ ఆలం గురువారం కమిషనర్ కార్యాలయానికి పిలిపించి శాలువా కప్పి జ్ఞాపిక అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో మద్దెల రాజేందర్, పడాల రాజమౌళితో పాటు పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**ప్రజాపక్షం/కోరుట్ల:**విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కళాశాల ప్రిన్సిపాల్ ఇమాన్‌ఖాన్ అన్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభ పోటీల విజేతలకు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఇమాన్‌ఖాన్ చేతులమీదుగా బహుమతుల ప్రధానం చేశారు. అనంతరం తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గంగప్రసాద్, అధ్యాపకులు నటరాజన్, హబీబ్, అక్కినేని శ్రీనివాస్, సాదిక్, షేక్ ఫాతిమా, అహ్మద్, రహమాత్,సంజీవ్‌ప్రసాద్, లెక్చరర్స్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సన్మానం

**ప్రజాపక్షం/కోరుట్ల:**జగిత్యాల జిల్లా కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియాగా కో కో ఆర్డినేటర్‌గా నియమించిన సందర్భంగా యం. ఏ నవీద్ ను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్‌రావు శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా నవీన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు యం ఏ నయీమ్, 21వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ యం.డి రిజ్వాన్‌పాషా, డిస్టిక్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ వాసీమ్, డైరెక్టర్ వసీద్, 2 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముజబీత్, నజీబ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖయ్యూం, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు

## అర్బన్ ఫీడర్ ఏర్పాటు చేయండి

సెస్ ఎఇ, సెస్ డైరెక్టర్‌కు వినతి పత్రం



**ప్రజాపక్షం/వీర్నపల్లి:**మండల కేంద్రంలోని గర్జనపల్లి అంబేద్కర్ నగర్ (ఎస్సీ కాలనీ)కి అర్బన్ ఫీడర్ 24 గంటల కరెంట్ అందించాలని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం సెస్ ఏఈ రమేష్, డైరెక్టర్ మాడ్గుల మల్లేశం కు వినతి పత్రం అందించారు. వ్యవసాయం రంగంతో పాటు ఇంటి అవసరాలకు ఒకే కరెంట్ వాడటం వలన అనేక ఇబ్బందులు ఎదరవుతున్నాయని, నిత్యం కరెంట్ వాడకంలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. కాలనీలో అర్బన్ ఫీడర్ ఏర్పాటు చేసి సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో గజ్జెల రెడ్డి, దావ పోచయ్య, దోమకొండ భూమరాజు, గజ్జెల భూమరాజు, లింగంపల్లి శంకర్ తదితరులు ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



**ప్రజాపక్షం/మల్లాపూర్:**రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి తూచా తప్పకుండా అమలు చేస్తుందని గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సిగరావు అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని సిరిపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఏఎంసి చైర్మన్ వంతడుపుల పుష్పలత నర్సయ్యలతో కలిసి ప్రారంభించారు. గ్రామ పరిపాలన సౌలభ్యం కోసం నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకోవడం సంతోషదాయకమని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే 17 మంది లబ్ధిదారులకు గాను 6లక్షల 42వేల రూ.ల మంజూరు అయిన చెక్కులను, సియం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ప్రయిమరీ పాఠశాలలో 5లక్షల రూపాయలతో నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నల్ల బాపు రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి, ఏంఎసి డైరెక్టర్ నల్ల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు బద్దం రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిపి నల్ల రాజన్న, నాయకులు పెంట శ్రీనివాస్, సోమ నాగార్జున రెడ్డి, గడ్డం లక్‌పతి రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మిల్క నవీన్ రెడ్డి, బద్దం నర్సారెడ్డి వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి



బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకై ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్ పిలుపునిచ్చారు . జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని గోవింద పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ విస్తృత సాయి సమావేశాన్ని గురువారం నిర్వహించారు .ఈ సందర్భంగా జలంధర్ మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ జెండా ఎగురవేయ్యాలి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కి ఇప్పుడు మోసం చేస్తుందన్నారు.పదేండ్ల పాలనలో ప్రజలు,రైతులు అందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. కేసీఆర్ ఎన్నికల ముందే చెప్పినట్టు మోస పోతే గోస పడుతాం అన్నట్టు అలానే జరుగుతుంది అన్నారు. కనీసం రైతులకు యూరియా ఇవ్వలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందని అయినప్పటికీ ఇంకా అబద్ధాల పునాదుల మీద ప్రభుత్వం నడిపించాలి సూస్తున్నారు.అందుకోసం బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు అందరూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను, ప్రజలలోకి తీసుకెళ్లాలని, బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలలోకి తీసుకెళ్ళాలి సూసించారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ గందే మాధవరావు, మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య, వైస్ ఎంపీపీ ఆవుల సత్యం,సర్పంచ్ ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు గంగారెడ్డి,మాజీ ఏఎంసి చైర్మన్ కంపెల్లి హన్మాండ్లు,పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు ఓరుగంటి అశోక్ రావు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బలబక్తుల కిషన్, యూత్ అధ్యక్షుడు చెవుల రవీందర్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ కనుకూట్ల లింగారెడ్డి, బోయపోతు గంగాధర్, బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షుడు అవారి చందు, కనుకట్ల లింగారెడ్డి, మాజీ సర్పంచ్ లు అలిశెట్టి రవి,నల్ల శ్యామ్,కందుకూరి సత్తన్న,ఎరవేని రమేష్, నగేష్, ముస్కు మల్లారెడ్డి, కందుకూరి చిరంజీవి, గుడ్ల రాజేశం, సిద్దెంకి మల్లారెడ్డి, కొత్తూరి రవి,మాజీ ఎంపీటీసీ లు మహబూబ్,గోస్కుల రాజన్న, గో లి గంగారెడ్డి,ఇప్ప మల్లేశం,చింత అశోక్,గోవిందుల జలప తి,తుర్పటి రవినాయకులు అన్నెడ జీవన్ రెడ్డి,కోట మ హేష్,బండి విజయ్,ఎడమల మల్లారెడ్డి,కొక్కు భూమన్న ,కూన రాజేందర్,కచ్చు కొమురయ్య,రత్నం,బుర్ర తిరుపతి ,కోట సత్తయ్య,బోయపోతూవనితతదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో యూన్‌యన్‌ను బలోపేతం చేయాలి

అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు



**ప్రజాపక్షం/కోరుట్ల:**జిల్లాలోని అన్ని మండలాలో యూనియన్‌ను బలోపేతం చేయాలని టియుడబ్ల్యుజే (ఐజే)యు) జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో టియుడబ్ల్యుజే(ఐజేయు) జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐజేయూ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఒక్క పాత్రికేయునికి అండగా ఉంటూ యూనియన్ ని బలోపేతం చేయాలని ఏ సమస్యలున్నా కలిసికట్టుగా ఉండి పరిష్కరించుకోవాలని కోరారు. యూనియన్ సభ్యులందరు ఐకమత్యంతో ఉంటే అన్ని సమస్యలను పరిష్కరించుకోగలుగుతామన్నారు. పాత్రికేయులకు ఏవైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే రాష్ట్ర నాయకుల సహాకారంతో సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు. యూనియన్ సభ్యులందరికి హెల్త్ కార్డులు, గుర్తింపు కార్డులు అందజేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యుజే(ఐజేయూ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాలచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణచారి, ఉపాధ్యక్షులు హైదర్ అలీ, సహాయ కార్యదర్శి చింత నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మనోజ్, సాకేత, హరీష్, రఘు, రాజేష్, కోరుట్ల పట్టణ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు బీ వి రంగారావు, అధ్యక్షులు బట్టు హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి చలిగంటి వినోద్, ఉపాధ్యక్షులు సత్యారావు, ఈ సి మెంబర్ నరేష్‌తో పాటు పాత్రికేయులు పాల్గొన్నారు

## నడిబొడ్డున అసంపూర్తిగా డివైడర్ నిర్మాణం

పట్టించుకోని మున్సిపల్ శాఖ అధికారులు



**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి పట్టణంలోని ప్రధాన కూడలిలో గల తహసీల్దార్, ఎంపిడివో కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు గల డబుల్ రోడ్డులో నిర్మించిన డివైడర్ నిర్మాణంపై సంబంధిత మున్సిపల్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. గత పాలకుల వైఫల్యం, అధికారుల నిర్లక్ష్యం వెరసి డివైడర్ నిర్మాణం అసంపూర్తిగానే మిగిలిపోయింది. 2021లో చేపట్టిన రోడ్డు వెడల్పు కార్యక్రమంలో నిర్మించిన డివైడర్‌ను ఇప్పటి వరకు కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవు. నిత్యం అధికారులు, ప్రజలు, ఎమ్మెల్యే ఆ దారిగుండా ప్రయాణిస్తున్నప్పటికీ డివైడర్ నిర్మాణంలోని అసంపూర్తి పనుల వైపు కన్నెత్తి చూడడం లేదు. కనీసం డివైడర్‌లో మొక్కలు, లైట్లు అమర్చకుండానే అసంపూర్తిగా వదిలేశారు. డివైడర్ నిర్మాణాన్ని గాలికొదిలేయడంతో బోసిపోయినట్లు కనిపిస్తోంది. పిచ్చి మొక్కలు పెరిగి విషపురుగులకు ఆవాసమవుతోందంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి మరో ప్రధాన రహదారి మీదుగా మూలమలుపు వరకు డివైడర్ నిర్మించకుండానే వదిలేశారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి డివైడర్‌లో మట్టి పోసి చెట్లు పెంచి, లైట్లు అమర్చి సుందరంగా తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవ తీసుకోవాలంటున్నారు.

## పేద మధ్య తరగతి ప్రజలకు అండ

ముఖ్యమంత్రి సహాయనిధి



**ప్రజాపక్షం/కోరుట్ల:**అనారోగ్య సమస్యల వల్ల ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు అన్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటులో నియోజకవర్గంలోని కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి 9 లక్షల 49వేల విలువ గల 22 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కాంగ్రెస్ వివిధ హోదాల నాయకులతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం నర్సింగరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యా వైద్య క్రీడల పట్ల పెద్దపీటవేస్తున్నారని గత 20 వ్యవధిలో 4 కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్‌ఎఫ్‌బిఎస్ పథకాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

తహసీల్దార్ బిఎస్ఎస్. వర ప్రసాద్

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :**కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న జాతీయ కుటుంబ ప్రాయోజన పథకమైన (ఎన్ఎఫ్‌బిఎస్) పథకాన్ని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ బిఎస్ఎస్ వర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మాట్లాడుతూ పేద, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం జాతీయ కుటుంబ బెనిఫిట్స్ కింద ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని అన్నారు. అనుకోని పరిస్థితుల్లో కుటుంబ ప్రధాన ఆదాయ వనరు అయిన సభ్యుడు మరణించినప్పుడు, ఆ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం కింద 20వేల రూ.లు అందించడం ఈ పథకం లక్ష్యమని వెల్లడించారు. సహజంగా కానీ ప్రమాదవశాత్తు మరణించిన ఈ పథకం వర్తిస్తుందని, ఈ పథకానికి అర్హత పొందాలంటే మృతుడి వయస్సు 18 నుండి 60 ఏళ్లలో లోపు ఉండి 2017 తరువాత మృతి చెంది ఉండాలన్నారు. మరణించిన వ్యక్తికి సంబంధించిన కుల ధృవీకరణ పత్రం, మరణ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్, బ్యాంక్ పాస్ బుక్ పత్రాలతో నామినీ మీ సేవా ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ వరప్రసాద్ సూచించారు.

## ఎలుకల మందు తాగి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:**ఎలుకల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు జగిత్యాల జిల్లా ఇబ్రహీట్నం మండల గోధూర్ గ్రామానికి చెందిన బూరం దేవదాస్(50) భార్య భర్తల మధ్య జరిగిన చిన్న ఘర్షణతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ పేర్కొన్నారు. మృతుడు దేవదాస్ జీవనోపాధి నిమిత్తం గత కొన్ని సంవత్సరాలుగా గల్ఫ్ దేశం వెళ్తూ ఇటీవలే రెండు నెలల క్రితం స్వదేశం తిరిగి ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో ఇంటికి వచ్చిన అతను మళ్లీ గల్ఫ్ దేశం వెళ్తానని అతని భార్యతో అనగా తమ ఇద్దరి పిల్లలకు ఇంకా వివాహం కాలేదని వివాహం అయ్యాక నువ్వు గల్ఫ్ వెళ్లేది చూద్దామనడంతో వారి మధ్య చిన్న ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో మృతుడు దేవదాస్ తమ పిల్లల పెళ్లి చేయకపోతినని ఆవేదన చెంది భార్యతో ఘర్షణ పడడంతో మనస్థాపం చెంది ఈ నెల 9న ఉదయం ఇంటిలో ఎలుకల మందు తాగి బాత్‌రూం దగ్గర వాంతులు చేసుకోగా గమనించగా భార్య రాజమణి, కొడుకు ప్రవీణ్ వెంటనే మెట్‌పల్లిలోని హస్పిటల్‌కు తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు.వైద్యం పొందుతూ పరిస్థితి విషమించి దేవదాస్ గురువారం మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారని ఎస్సై అనిల్ కుమార్ పేర్కొన్నారు. మృతుని భార్య రాజమణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఒకే గ్రామ పంచాయితీ రెండుసార్లు ప్రారంభం

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మండలంలోని సిరిపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఒకే రోజు వేరు వేరుగా బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు ఒకే రోజు రెండుసార్లు ప్రారంభించడం హాట్ టాపిక్‌గా మారింది. గ్రామపంచాయితీ భవనం ప్రారంభానికి ఒక్కరోజు ముందుగానే కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్లు చేయగా, అదే రోజు ముందుగానే బిఆర్ఎస్ నాయకులు సిరిపూర్ పిఎసిఎస్ చైర్మన్ బద్దం అంజిరెడ్డి, తమ ప్రభుత్వ హయాంలోనే గ్రామ పంచాయితీ భవనం మంజూరు అయిందని ప్రోటోకాల్ ప్రకారం ప్రారంభించామని తెలపగా, ఒంటి గంట ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నర్సింగరావు ఏఎంసి చైర్‌పర్సన్ పుష్పలతతో కలిసి ప్రారంభించారు. ఇలా ఒకే రోజు ఒకే గ్రామ పంచాయితీని ఇరు పార్టీల నాయకులు ఎవరికి వారే ప్రారంభించడం సామాజిక మాధ్యమాలలో ఫోటోలు చక్కర్లు కొట్టడం సామాన్య ప్రజలను ఆయోమయానికి గురి చేసింది. ఏమైనా ఇలాంటి సంఘటనలతో మండలంలో రాజకీయ వేడి మరింత రాజుకుంది అనడంలో అనుమానం లేకపోలేదు.

అవాంతరాల మధ్య సబ్ సెంటర్ నిర్మాణం

# హాస్పిటల్ సబ్ సెంటర్ ప్లాస్టింగ్,ఫ్లోరింగ్‌కు క్యూరింగ్ చేయని వైనం

పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు



**శంకరపట్నం/ప్రజాపక్షం:** మండలంలోని కాచాపూర్ గ్రామంలో ప్రభుత్వ హసుపత్రి సబ్ సెంటర్ నిర్మాణం ఆది నుండి అవంతరాల మద్య కొనసాగుతుంది.శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామంలో సబ్ సెంటర్ స్థలంలో రైతు వేదిక నిర్మాణం చేపట్టడంతో గ్రామానికి చెందిన కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేశారు.దీంతో మరోచోట బిఆర్ఎస్ ప్రభుత్వం ఆయాయంలో సబ్ సెంటర్ నిర్మాణానికి 20 లక్షల నిధులను మంజూర్ చేసింది.ఈ స్థలంలో నిర్మాణం పనులు కాంట్రాక్టర్ చేపట్టగా మళ్లి కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేశారు.దీంతో కొన్నాళ్లపాటు నిర్మాణం పనులు నిలిచిపోయాయి.ఏడాదిన్నర క్రితం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగా మళ్లీ సబ్ సెంటర్ నిర్మాణం పనులు తెరపైకి వచ్చింది గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు సబ్ సెంటర్ నిర్మాణ పనులను చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించడంతో కొన్ని రోజులుగా నిర్మాణం పనులు చేపడుతున్నారు.సబ్ సెంటర్ నిర్మాణంలోని గోడలకు సిమెంట్ ప్లాస్టింగ్ పనులు చేపడుతున్నారు.అయితే క్యూరింగ్ సరిగా చేయకపోవడంతో భవనం పగుళ్లు బారే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.నిర్మాణం పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ చొరవ తీసుకొని ప్రభుత్వ నిబంధనల మేరకు వాటర్ క్యూరింగ్,నాణ్యతతో పనులు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.సబ్ సెంటర్ నిర్మాణాని త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభించాలని గ్రామాస్తులు కోరారు.

# పవర్‌లూమ్స్‌పై విజిలెన్స్ అధికారులు దాడులు సరికాదు

మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో చేనేత కార్మికుని పవర్‌లూమ్స్‌పై విజిలెన్స్ అధికారులు దాడులు చేసి కేసులు నమోదు చేయడం సరికాదని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి చేనేత కార్మికుడైనా మిట్టపల్లి వెంకటేష్ ను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గర్శకుర్తి గ్రామ పవర్‌లూమ్స్ వస్త్ర పరిశ్రమకు బతుకమ్మ చీరల తరహా గుడ్డ ఉత్పత్తి ఆర్డర్లు కల్పించి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పాలనలో, కెసిఆర్ హయాంలో గర్శకుర్తి గ్రామంలో పవర్‌లూమ్స్‌కు బతుకమ్మ చీరల ఆర్డర్స్, స్కూల్ యూనిఫామ్స్ ఆర్డర్లు ఇచ్చి కార్మికులకు జీవనోపాది కల్పించడం జరిగిందన్నారు. ఓ వైపు బతుకమ్మ చీరల ఆర్డర్లు లేక నేతన్నల అవస్థ పడుతుంటే మరోవైపు చేనేత జౌళిశాఖ విజిలెన్స్ అధికారులు పవర్‌లూమ్స్ గుడ్డ ఉత్పత్తులపై దాడులు చేస్తూ కేసులు పెడుతున్నారని, పనులు లేక ఇబ్బందులు పడుతున్న నేత కార్మికులు ఇవే పరిస్థితులు కొనసాగితే ఆకలిచావులు, ఆత్మహత్యలు పునరావృతం కాక తప్పవన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల తరహా గుడ్డ ఉత్పత్తులకు ఆర్డర్లు కల్పించి నేత పరిశ్రమలను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విజిలెన్స్ అధికారులు చేనేత కార్మికులపై పెట్టిన కేసులు మాఫీ చేయాలని, బతుకుదెరువు లేక ఎటువంటి గుడ్డ, చీరలు తయారు చేసినా దాడులు చేయొద్దని సూచించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులున్నారు.

# సివిల్ సర్వీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ పునఃస్థాపన హర్షణీయం



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** తెలంగాణ ప్రభుత్వం సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్(రాష్ట్రస్థాయి)ను పునఃసంస్థాపిస్తూ జీవో జారీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని కరీంనగర్ జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ కౌన్సిల్ ద్వారా ఉద్యోగులు, అధికారుల మధ్య నేరుగా చర్చలు జరిగి వారి సమస్యలు, క్రమశిక్షణ చర్యలు, విధివిధానాలు, జాబ్‌చార్ట్, పని ఒత్తిడి వంటి అంశాలు ప్రభుత్వ దృష్టికి సమగ్రంగా చేరతాయని పేర్కొన్నారు. ఉద్యోగులు ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా కృషి చేస్తూ అన్ని విభాగాల్లో ప్రజాసంక్షేమంలో కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తు చేశారు. ఇంతకాలం జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించకపోవడం కారణంగా ఉద్యోగుల కష్టాలు ప్రభుత్వానికి నేరుగా చేరలేదని పేర్కొన్నారు. ఉద్యోగుల అనుకూల నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గానికి, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విజయాన్ని సాధించడంలో రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాస్, ముజీబ్‌ల కృషి ప్రశంసనీయమని అభినందించారు. 2014లో రద్దయిన ఉద్యోగ సంఘాల గుర్తింపును కాంగ్రెస్ ప్రభుత్వం పునరుద్దరించడం హర్షణీయమని పేర్కొంటూ భవిష్యత్తులోనూ ఉద్యోగులను కంటికి రెప్పలా కాపాడాలని కోరారు. ఉద్యోగ సంఘాల నాయకులు ,గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# దేశ వ్యతిరేక శక్తుల కుట్రలను దీటుగా ఎదుర్కొన్న మోదీ సర్కార్



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** పొరుగు దేశాలైన శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ప్రస్తుతం నేపాల్ దేశాలు ఆయా దేశ అంతర్గత శత్రువులు, విదేశీ కుట్రలకు బలైపోయి ప్ర భుత్వాలను కోల్పోయాయని, భారతదేశంలోని మోదీ న ర్కారుకు వ్యతిరేకంగా 11 ఏళ్లుగా ప్రతిపక్షాలు, దేశ వ్యతిరేక అంతర్జాతీయ శక్తులు అనేక కుట్రలు , కుతంత్రాలు చేసినా ప్రజలంతా అండగా నిలిచి మోదీ నాయకత్వానికి జై కొడుతున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. గురువారం కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ 11 ఏళ్ల విజయవంత పాలన దేశ వ్యతిరేక శక్తులకు మింగుడు పడడం లేదన్నారు. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నో అక్రమ కార్యక్రమాలకు తెరలేపి అశాంతిని సృష్టించాలనుకున్నప్పటికీ వాటన్నింటినీ మోదీ సర్కారు సమర్ధవంతంగా ఎదుర్కొని స్థిరంగా నిలబడిందన్నారు. ప్రధాని మోదీ ప్రభుత్వ మార్గనిర్దేశంలో భారత్ ప్రపంచంలోనే బలమైన శక్తిగా అవతరించిందన్నారు. కొన్ని దేశాలు యుద్ధాల బాట పడితే, మరికొన్ని అంతర్జాతీయ విదేశీ శక్తుల కుట్రలకు బలైపోతున్నాయన్నారు. శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్ దేశాలు శాంతియుత నిరసనలు, ఆందోళన ముసుగులో ప్రభు త్వాలు పడిపోయే పరిస్థితి తెచ్చుకున్నాయన్నారు. దేశంలో సిఏఏ వ్యతిరేక నిరసన, రైతు నిరసన, అగ్నివీర్ నిరసన, వక్ఫ్ సవరణ నిరసనలు మోదీ సర్కారుకు వ్యతిరేకంగా జరిగినా ఆయా ఆందోళనకారులు ఎంత రెచ్చగొట్టినా ఒక్క తూటా పేల్చకుండా సంయమనంతో మోదీ ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. ప్రజలందరూ అంతర్జాతీయ, దేశీయ వ్యతిరేక శక్తుల కుయుక్తులను అర్ధం చేసుకుని మోదీ ప్రభుత్వానికి బాసటగా నిలవాలని కోరారు.

# విద్యుత్తు లైన్ తొలగింపుకై వినతి



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగరపాలక ఒకటో డివిజన్ మేడిపల్లి గ్రామం హనుమాన్‌గుడి వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు లైన్‌ను తొలగించాలని కోరుతూ ఎన్పీడీసీఎల్ ఎన్‌టిపిసి ప్రాంత సబ్ ఇంజనీర్‌కు గురువారం వినతిపత్రం అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మడిపెల్లి మల్లేష్ తెలిపారు. గ్రామ ప్రజలు గుడి వద్ద ధ్వజ స్తంభం, హైమాస్ లైట్లు ఏర్పాటు చేయనుండటంతో విద్యుత్తు లైన్ ప్రమాదకరంగా మారిందన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ సహకారంతో హనుమాన్ గుడి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు, విద్యుత్తు లైన్ తొలగింపుకై సహకరించాలని కోరినట్లు మడిపెల్లి మల్లేష్, గుర్రాల మల్లేష్ యాదవ్‌లు తెలిపారు.

# వ్యర్థాల తొలగింపుపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు కొత్తపల్లి ఆసిఫ్‌నగర్ గ్రామంలో వ్యర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామంలో కాలుష్యాన్ని నివారించడం, సహజ వనరులను పరిరక్షించడం, వాతావరణ మార్పులను తగ్గించడం ద్వారా ప్రజారోగ్యాన్ని పర్యావరణాన్ని కాపాడటానికి వ్యర్థాల నిర్వహణ ప్రాముఖ్యతపై అవగాహన తీసుకురావడం పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. లలిత్ మోహన్ సాహు మార్గదర్శకత్వంలో 9వ తరగతి విద్యార్థులు జి.అదితి, ఎస్.సాన్విక, మీహ అవగాహన, వి.అమోగ్ సాయి, ఎస్.జయకృష్ణ వర్థాల నిర్వహణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామస్తులలో సామాజిక అవగాహన తీసుకువచ్చారు. పాఠశాల చైర్మన్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు హనుమంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రవీంద్ర, భవాని, గ్రామ సహాయక క్షేత్రాధికారి శ్రీనాథ్, గ్రామస్తులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్‌లో కొత్త పత్తికి ముహూర్తం



**ప్రజాపక్షం/జమ్మికుంట:** దసరా ముందు వ్యవసాయ మార్కెట్‌కు కొత్త పత్తి రావడం ఆనవాయితీగా మారుతుంది. గురువారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో విక్రయానికి కొత్తపత్తి రావడంతో ముహూర్తం చేశారు. కొబ్బరికాయలను కొట్టి కొత్త పత్తి తెచ్చిన రైతులను శాలువాలతో ఘనంగా సన్మానం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ఆర్.మల్లేశం, హమాలీ సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, పత్తి ఖరీదు దారులు, అడ్తిదారులు, గుమాస్తాలు, హమాలీలు, దడ్వాయిలు, మార్కెట్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** గంజాయి అమ్ముతున్న వ్యక్తిని కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. కరీంనగర్ రూరల్ సిఐ ఎ.నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బీహార్‌కు చెందిన దీపక్ కుమార్, పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలో హమాలీగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. జల్సాలకు అలవాటుపడిన దీపక్ కుమార్ బీహార్ నుంచి తక్కువ ధరకు గంజాయి తెచ్చి తెలంగాణలో పలు ప్రాంతాల్లో అమ్ముతూ జల్సాలు చేస్తున్నారు. కరీంనగర్ రూరల్ ఎస్ఐ నరేష్ మొగ్దుంపూర్ గ్రామ బస్టాండ్ వద్ద గురువారం అనుమానాస్పదంగా తిరుగుతున్న దీపక్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని సంచి సోదా చేయగా 1120 గ్రాముల గంజాయి, ఐదువేల ఆరువందల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నిరంజన్‌రెడ్డి చెప్పారు.

# ఇసుక ట్రాక్టర్,మట్టి ట్రాక్టర్, జెసిబిని పట్టుకున్న పోలీసులు

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండలంలోని కేశవపట్నం గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను గురువారం పట్టుకున్నట్లు తెలిపారు. అలాగే మండలంలోనిగొల్లపల్లి గ్రామంలోనిశ్రీనివాస్ అనే వ్యక్తికి చెందిన జెసిబితో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి ట్రాక్టర్లతో మట్టి తరలిస్తుంగా పట్టుకొని సీజ్ చేసి ఇసుక ట్రాకటర్ తో పాటు జెసిబి మట్టి ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్ఐ శేకర్ రెడ్డి తెలిపారు.



## ప్రచారం లేక నష్టపోతున్న పేద కుటుంబాలు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** ప్రయోజనం ఉన్న పథకానికి ప్రచారం లేక నిరుపేద కుటుంబాలు నష్టపోతున్నాయని వెంటనే జిల్లాలోని ప్రతి మండల, మున్సిపల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ జాతీయ కుటుంబ లబ్ధి పథకం( ఎన్.ఎఫ్.బి.ఎస్.) ద్వారా అర్హులైన లబ్ధిదారులకు రూ.20 వేలు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, రామగుండం నగరపాలక ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీకి గురువారం వినతి పత్రం అందజేసినట్లు ఫైట్ ఫర్ బెటర్ సొసైటి అధ్యక్షులు మద్దెల దినేష్, రేణికుంట్ల నరేంద్ర, గుండ్ల మల్లిఖార్జున్, శ్రీధర్‌లు తెలిపారు. అవగాహన లేమితో ఆర్జీ చేసుకునేందుకు బాధితులు ముందుకు రాకపోవడంతో సెర్ప్‌లో రూ.60 కోట్లు ములుగుతున్నాయన్నారు. పేద కుటుంబంలో ఇంటి యాజమాని ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.20 వేలు సాయాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. బాధితులకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్(ఎన్‌వోసి)ను ఇబ్బంది పెట్టకుండా మెప్మా సిబ్బంది జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు వారు తెలిపారు.

## లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం




**ప్రజాపక్షం/గోదావరిఖని :** రాజీమార్గం, రాజమార్గమని, కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. ఈనెల 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని దీని ద్వారా బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందన్నారు. పోలీసు అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్‌లు, పోలీసు సిబ్బంది రాజీపడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలన్నారు.

## ఆరోగ్యంతో బాలల్లో సమగ్ర విద్యాభివృద్ధి

**ప్రజాపక్షం/అంతర్గాం :** శారీరక, మానసిక ఆరోగ్యం ద్వారా బాలల్లో సమగ్ర విద్యాభివృద్ధి సాధ్యమౌతుందని పెద్దపల్లి జిల్లా బాలల పరిరక్షణ అధికారి కనకరాజు అన్నారు. గురువారం జిల్లాలోని అంతర్గాం మండల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య, సఖి, హబ్, నశా ముక్త్ భారత్‌లు సంయుక్తంగా బాలల హక్కులు, పరిశుభ్రత, పౌష్టి కాహా ర ంపై విద్యార్థినిలకు అవగాహన కల్పి ంచారు.

# బీడీ కార్మికులకు పెరిగిన వేతనాలు చెల్లించాలి

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** బీడీ కార్మికులకు విడిప ప్రకారం పెరిగిన వేతనాలు చెల్లించాలని ఏఐటియుసి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు డిమాండ్ చేశారు. గురువారం సిరిసిల్లలో బీడీ కార్మికుల సమస్యలపై సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ట్లాడారు కార్మికులకు తంబాకు కోత, ఆకు కోతలతో పాటు 10 వేల బీడీకి 600 బీడీని కట్ చేస్తున్నారని, కార్మికులకు పెరిగిన వేతనం 263 రూపాయలు ఇవ్వకుండా, 240 రూపాయలు మాత్రమే ఇస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు. పిఎఫ్ కట్ చేసినప్పటికి మళ్ళీ ఫీ వసూలు చేస్తున్నారని, కార్మికులకు శ్రమకు తగ్గ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈపీఎఫ్ఓ నుండి రాజీనామా చేసిన వారికి 800 నుండి 1600 లోపు మాత్రమే పెన్షన్ వస్తోందని దాన్ని సవరణ చేసి కనీస పెన్షన్ 6000 ఇవ్వాలని, ఆకు, దారం, తంబాకు పూర్తిగా యజమానులు భరించుకోవాలని లేని యెడల లేబర్ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీడీ సంఘం జిల్లా అధ్యక్షురాలు కె.వి అనసూర్య, సుంకనపెల్లి శాంత, ఎంజాల లక్ష్మి, కొండ ఈశ్వరి, కర్రే రాజవ్వ, జడల రూప, ఈడుపు వరలక్ష్మి, మంగళవారం ఈశ్వరి, దూస గీత పాల్గొన్నారు.

# తక్షణమే కార్మికులకు బకాయి వేతనాలు



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో గురువారం మోర్తాడ్ ఎంపీడీవో ఆఫీస్ ఎదుట ధర్నా చేసి టియుసిఐ నిజామాబాద్ రూరల్, కామారెడ్డి సంయుక్త జిల్లా సహాయ కార్యదర్శి సత్యక్క అధికారులకు వినతి పత్రం అందచేశారు. అనంతరం ఆమె కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. గత రెండు నెలలుగా జీతాలు రాక గ్రామ పంచాయతీ కార్మికులు బతకడం కష్టంగా మారిందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో జీతాలు ఇవ్వాలని ప్రతినెల ఆడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆమె విమర్శించారు. గ్రామ పంచాయతీ కార్మికులకు దసరా ముందు యూనిఫామ్, చెప్పులు ఇవ్వాల్సి ఉన్నాయని, కానీ నేటికి వాటి ఊసు లేకుండానే గ్రామ పంచాయతీలో పని చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు గ్రీన్ చానల్ ద్వారా ఉద్యోగుల మాదిరిగా ఒకటో తారీకు జీతాలు ఖాతాలో జమ చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ నేటికి అమలు కాలేదని అన్నారు. అంతేగకాదు జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# యోగ జీవనశైలిలో ఆరోగ్యానికి సమతుల్యత

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** యోగ జీవనశైలిలో ఆరోగ్యానికి సమతూల్యతను తీసుకవస్తుందని ఆరోగ్యరక్ష నేచర్ క్యూర్ యోగ ట్రేనర్ డాక్టర్ ఐశ్వర్య అన్నారు. గురువారం జెసిఐ వారోత్సవాల 3వ రోజు కార్యక్రమం సందర్భంగా ఆరోగ్యరక్ష నేచర్ యోగ ట్రేనర్ డాక్టర్ ఐశ్వర్య ఆధ్వర్యంలో ప్రత్యేక యోగ శిబిరం నిర్వహించారు. ఇందులో రోజువారి జీవితంలో యోగ ప్రాముఖ్యతను విశదీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఐశ్వర్య మాట్లాడుతూ యోగా శరీరాన్ని బలపర్చటమే కాకుండా మనసును పదునుగా మార్చి జీవనశైలిలో ఆరోగ్యానికి సమతూల్యతను తీసుకవస్తుందన్నారు. గృహిణి అయినా, ఉద్యోగి అయినా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం జీవితంలో చేసే అత్యంత ముఖ్యమైన పెట్టుబడి అని ఇంట్లో మహిళ బాగుంటే కుటుంబం బాగుంటుందని ప్రతిరోజు యోగ సాధన చేయటంతో శారీరక దారుఢ్యం, మానసిక ప్రశాంతత భావోద్వేగ సమతూల్యత పొందవచ్చన్నారు. రోజుకు కనీసం 30 45 నిమిషాలు యోగకు కేటాయించటంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఒత్తిడి తగ్గుతుంది. సమగ్ర ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. జెసిఐ ఇం దూరు అధ్యక్షులు గౌతమి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం



**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలంలోని బొల్లక్‌పల్లి మాంజీరా నదిలో గురువారం గుర్తు తెలియని ఆడమనిషి మృతదేహం లభ్యమైనట్లు పిట్లం ఎస్సై తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకుని శవ పంచనామా నిర్వహించగా మృతురాలి వయస్సు 50 సంవత్సరాల వరకు ఉంటుందని, శవం పాక్షికంగా కుళ్ళి, ఉబ్బిపోయి గుర్తు పట్టకుండా ఉందని, 5 రోజుల క్రీతమే చనిపోయినట్లు గుర్తించామని, మృతురాలు మెరూన్ కలర్ బ్లౌజ్, నీలి రంగు చీర ధరించి, ఎడమకాలికి నలుపురంగు తాడు, మెడలో నలుపు రంగు తాడు, ఎడమచేతికి ఆకుపచ్చ, బంగారుకలర్ చెంకీ గాజులు, రెండు చేతులకు పువ్వుల ఆకారంలో పచ్చబొట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. మృతురాలిని గుర్తించిన వారు పిట్లం ఎస్సై సెల్ 8712686171, సీఐ బాన్సువాడ సెల్ 8712686170, బాన్సువాడ డీఎస్పీ సెల్ 8712686105 నెంబర్లను సంప్రదించాలని ఎస్సై సూచించారు.

## వ్యవసాయ మార్కెట్ ఫోరం ఛైర్మన్‌ను సన్మానించిన మర్చంట్ అసోసియేషన్



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నిజామాబాద్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడు రాష్ట్ర తెలంగాణ వ్యవసాయ మార్కెట్ ఫోరం ఛైర్మన్‌గా ముప్ప గంగారెడ్డి ఎంపికైన సందర్భంగా నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ కార్యాలయంలో పుష్పగుచ్చం, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నిజామాబాద్ మర్చంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కమల్ యునాని, సెక్రెటరి మల్లేష్ యాదవ్, కోశాధికారి రాజేందర్, సభ్యులు సాయికుమార్, సత్యనారాయణ, కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో రేషన్‌కార్డులు, చెక్కులు పంపిణి



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పొట్యాల, పాలకుర్తి మండలం ఈసాలతక్కళ్లపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో లబ్ధిదారులకు నూతన రేషన్‌కార్డులు, కల్యాణ లక్ష్మి చెక్కులను రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సతిమణి మనాలి ఠాకూర్ గురువారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మట్టి తవ్వకాలపై విచారణకు ఆర్డీవో ఆదేశం



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో మూతపడిన వీవింగు, స్పిన్నింగు మిల్లులకు చెందిన సర్వే నం.255/1, 255/2ల్లోని బర్మా, శ్రీలంక కాందిశీకుల పునరావాసకాలనీ భూములను అక్రమించుకొని మట్టి తవ్వకాలు, రవాణా చేపడ్తున్నారని కాందిశీకుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఇండిబెల్లి రవీందర్‌కుమార్ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై విచారణ చేపట్టి పూర్తి నివేదిక సమర్పించాలని అంతర్గాం తహసీల్దారుకు పెద్దపల్లి ఆర్డీవో గురువారం ఆదేశాలు జారీ చేశారు. కాగా, తమ జీవనోపాధి కోసం 6 దశాబ్ధాల క్రితం అప్పటి కేంద్ర ప్రభుత్వం అంతర్గాం టెక్స్‌టైల్స్ కాలనీ పేరిటా నివాస క్వార్టర్లు నిర్మించిన చోటే మట్టి తవ్వకాలు చేపడ్తున్నారని, ఈ స్థలం లిక్విడేషన్‌లో ఉందని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరిన అంతర్గాం తహసీల్దారు నేటి వరకు పట్టించుకోకపోవడంపై కాందిశీకులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## ప్రకృతి వ్యవసాయ విధానంపై అవగాహన



**ప్రజా పక్షం/ వేములవాడ :** వేములవాడ మున్సిపల్ విలీన శాత్రాజపల్లి లో రైతు కూరగాయల శ్రీనివాస్ కు చెందిన వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయ విధానం పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం లో వాడే అగ్ని అస్త్రం, బ్రహ్మాస్త్రం, నీమస్త్రం, దశ పర్ణిక కషాయం, ఘన జీరామృతం, ద్రవ జీవామృతం వంటి వివిధ రాకలైన పోషకాలు మరియు పురుగు మందుల పదార్థాలను ఆవు మూత్రం మరియు ఆవు పెడ తో తయారు చేస్తున్నారు. వీటి వలన భూమి లో పోషక పదార్థాలు, భూసారం పెరిగి ఆరోగ్యకరమైన పంటలు పండిస్తున్నారు. వీరి చేనులో పసుపు, పత్తి, వరి, పండ్లు మరియు కూరగాయలు పండిస్తూ ఆదర్శంగా వ్యవసాయం చేస్తున్నాడు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శిక్షణ సహాయ వ్యవసాయ సంచాలకులు రామారావు జిల్లా కార్యాలయం వ్యవసాయ అధికారి కవిత జిల్లా కార్యాలయం, మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజు,పకృతి వ్యవసాయ ప్రచారక కార్యకర్త శ్రీకాంత్ జమ్మికుంట, కూరగాయల శ్రీనివాస్ రైతు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ రాజన్న జిల్లా లోని వివిధ మండలాల మహిళ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అటవీ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం : డిఎఫ్ఒ



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** అటవీ అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ అన్నారు. గురువారం జిల్లా కార్యాలయంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ చేతిలో ప్రాణాలు కోల్పోయిన ఐఎఫ్ఎస్ అధికారి శ్రీనివాస్ స్మారకార్థం ఈ దినాన్ని నిర్వహిస్తున్నట్టు గుర్తు చేశారు. మూడు దశాబ్దాలలో దాదాపు 30 మంది అటవీ అధికారులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. వారి త్యాగాలు సిబ్బందికి ఆదర్శమని, అడవుల సంరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారి గోవింద్ చంద్ సర్దార్, జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు యోగేష్ కులకర్ణి, డిప్యూటి రేంజ్ అధికారి ఝాన్సీరాణి, ఎఒ వెంకటకృష్ణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్‌పి గ్యాస్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం



**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** సిర్పూర్ టి మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో గురువారం హెచ్‌పి గ్యాస్ డీలర్ కుర్షిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో గ్యాస్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం జరిగింది. మినీ సిలిండర్ స్టాండ్లను ఏర్పాటు చేసి ప్రదర్శన రూపంలో చూపించారు. ఈ సందర్భంగా హెచ్‌పి గ్యాస్ సేల్స్ ఆఫీసర్లు వినియోగదారులకు గ్యాస్ వాడకం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సురక్షిత పద్ధతులను వివరించారు. డీలర్ కుర్షిద్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్యాస్ వినియోగంపై అవగాహన పెంచాలని, వినియోగదారుల కోసం ప్ర త్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని, వా టిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### కరెంట్ తీగలపై వాలి ఉన్న చెట్టు

**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** మేషన్ కాలనీలో కరెంట్ తీగలపై భారీ వృక్షం వాలి ఉండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడైనా చెట్టు విరిగి పడే ప్రమాదం ఉందని, దీంతో పాటు మూడు విద్యుత్ స్థంబాలు కూలిపోవచ్చని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చెట్టు పడిపోతే విద్యుత్ శాఖకు భారీ నష్టం వాటిల్లే అవకాశముందని, ప్రమాదం తలెత్తకముందే అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేశారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల ప్రాణాల మీద ప్రభుత్వాలకు పట్టింపు లేదా?



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మధ్యాహ్న భోజన కార్మికుల ప్రాణాల మీద ప్రభుత్వాలకు పట్టింపు లేదా ? అని సీపీఐ నాయకులు ప్రశ్నించారు. మాక్లూర్ మండలంలోని అమ్రాద్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నుండి పెట్టే నిర్వాహకురాలు లలితకు ప్రమాదవశాత్తు పాఠశాలలో వంట చేస్తున్న సమయంలో కుక్కర్ పేలి తీవ్ర గాయాల పాలై ప్రగతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకుని గురువారం సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి సుధాకర్, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఓమయ్య, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి సందర్శించి పరామర్శించారు. అనంతరం ఆమె ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్‌తో మాట్లాడారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో గత అనేక సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రమాద నష్టపరిహార బీమాను అమలు చేయాలని పోరాడుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. కార్మికుల వారి ప్రాణాలను పణంగా పెట్టి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వండి పెడుతున్నారని ప్రభుత్వానికి అధికారులకు మంచి పేరు తీసుకొస్తున్న కార్మికుల పట్ల అధికారుల ప్రభుత్వం నిర్లక్ష్యం సరైంది కాదన్నారు. పాఠశాలలో వంట చేస్తున్న సందర్భంలో కుక్కర్ పేలి ప్రాణాల మీదకు వచ్చిన విద్యాధికారులు పట్టించుకోకపోవటం విస్మయానికి గురి చేస్తుందని, ఆమె వైద్యానికయ్యే ఖర్చులన్నీ విద్యాశాఖ భరించాలన్నారు.పాఠశాల పిల్లలను తమ పిల్లలుగా భావించి మంచి భోజనం వండి పెడుతున్న కార్మికులు ఆపాయానికి గురైతే కనీసం వారిని స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పరామర్శించకపోవటం సిగ్గుచేటన్నారు. చాలా మంది కార్మికులు కార్మిక ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నా కనీస పట్టింపు లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికులకు ఇన్సూరెన్స్, ప్రమాద నష్టపరిహారం, ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలని లేని యెడల ఎఐటియుసి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** అనుమతి లేకుండా ఇతర గ్రామాల నుండి వచ్చే వారితో చర్చిని నిర్వహిస్తూ అక్రమంగా చర్చిని నిర్మిస్తూ తమ మనోభావాలను దెబ్బ తీస్తున్న పాస్టర్‌పై చర్యలు తీసుకోవాలని మాల సంఘ సభ్యులు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ తమ తాత ముత్తాతల తరాల నుండి తాము ఇక్కడ నివసిస్తున్నామని, కానీ ఎక్కడ నుండో బతకవచ్చిన పాస్టర్, ఇతర గ్రామాల నుండి వచ్చే వారితో అక్రమంగా చర్చిని నిర్వహిస్తూ అనుమతులు లేకుండా చర్చిన నిర్మిస్తూ తమపై పెత్తనం చలాయిస్తూ తాము నివసిస్తున్న ఇళ్ల స్థలాలపై కన్ను వేశాడని ఆరోపించారు. తమ కాలనీ స్థలం మొత్తం తదనేనని చెప్పుకుంటూ తమను ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయంపై అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకుంటలేరని అందుకు తాము మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించామన్నారు. అనుమతి లేకుండా జనవాసాలు మధ్యలో అక్రమంగా చర్చి నిర్వహిస్తూ చర్చి గోడలను నిర్మిస్తున్న పాస్టర్‌పై చర్యలు తీసుకోవాలని లేని యెడల నిరవధిక దీక్ష చేపడుతామని హెచ్చరించారు. దీంతో మండల తహసీల్దార్, కమీషనర్, ఎస్సై వచ్చి కాలనీ వాసులతో చర్చలు జరిపారు. ఇటీవల కాలంలో అక్రమంగా చర్చి గోడలను నిర్మిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని 15 రోజులలో సర్వే నిర్వహించి న్యాయం చేస్తామని చర్చి అనుమతి లేకుండా నిర్వహిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. దీంతో ఎస్సీ కాలనీ శాంతించారు. 15 రోజుల్లో సమస్య పరిష్కారం చేయకుంటే కాలనీవాసులం నిరధిక దీక్ష చేపడుతామని తెలిపారు.




## విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన గుణాత్మక విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. గురువారం కాగజ్‌నగర్ మండలం అనుకోడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, గన్నారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి బోధన పద్ధతులను, మధ్యాహ్న భోజన నాణ్యత, తరగతి గదులు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తరగతిగది కార్యకలాపాలు, ఫౌండేషనల్ లెటర్స్ అండ్ న్యూమరసి(ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. తరగతి గదులలో బోధనా పద్ధతులను పరిశీలించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధించాలని , వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.



విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. పాఠశాల పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ పరకద్బందీగా చేపట్టాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్య సాధనకు అంకిత భావం అవసరం : డైరెక్టర్ వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం / మందమర్రి :** బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచడంలో ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేయాలని డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) వెంకటేశ్వర్లు సూచించారు. వర్షాకాలంలో ఉత్పత్తి ఆగిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. గురువారం మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించిన అనంతరం కెకె ఒసిపి, పిఒబి ప్లాంట్‌ను సందర్శించి పనుల ప్రగతిని పరిశీలించారు. పిఒబి ప్లాంట్ ప్రారంభానికి సంబంధించిన వివరాలు తెలుసుకుని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఒటు జిఎం విజయ ప్రసాద్, కెకె ఒసి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్ పటేల్, గని మేనేజర్ రామరాజు, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి తదితర అధికారులు పాల్గొన్నారు.



## సిర్పూర్ నియోజకవర్గంలో బెంగాలీ టీచర్లను నియమించాలి



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** సిర్పూర్ నియోకవర్గంలో బెంగాలీ టీచర్లను నియమించాలని సిర్పూర్ ఎంఎల్ఎ పాల్వాయి హరీష్‌బాబు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సభ్యసాచి ఘోష్‌ను కోరారు. సిర్పూర్ నియోజకవర్గంలో బెంగాలీ భాషలో ప్రాథమిక ఉపాధ్యాయులు లేక బెంగాలీ మాతృభాష గల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నందున బెంగాలీ అభ్యర్థులను ఉపాధ్యాయులుగా బెంగాలీ కాంప్యుల్లో నియమించాలని ఎంఎల్ఎ కోరారు. సానూకూలంగా స్పందించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సభ్యసాచి ఘోష్ త్వరలోనే సంబంధిత అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి సమస్య పరిష్కరించేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

### సైకత లింగానికి పూజలు నిర్వహించిన సీపీ లొంక రామలింగేశ్వరుని దర్శించుకున్న సీపీ

**ప్రజాపక్షం/సిరికొండ:** సిరికొండ మండల కేంద్రం నుండి 9 కిలోమీటర్ల దూరంలోని దట్టమైన అడవిలో వెలసిన శ్రీశ్రీశ్రీ పర్వత వర్ధిని సహిత లొంక రామలింగేశ్వర స్వామి ఆలయ మహాక్షేత్రాన్ని సీపీ సాయిచైతన్య గురువారం దర్శించుకున్నారు. మొదటగా పుష్కరిణిలో స్నానమాచరించి సైకత లింగానికి లింగాష్టకం చదివి వినిపించారు. అనంతరం మహాన్యాస పూర్వక రుద్రాబిషేకం ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అలాగే ఆలయ క్షేత్రం పరిసరాలను అన్నింటిని పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ దట్టమైన అడవిలో రెండు కొండల మధ్యలో వెలిసిన ఆలయ క్షేత్రం చాలా ప్రసిద్ధి ఉందన్నారు. పచ్చని చెట్లు, నీటి సెలయేళ్లు ఆహ్లాదకరమైన వాతావరణం ఉందన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సీపీని శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ధర్పల్లి సిఐ బిక్షపతి, ఆలయ పండితులు దండాల నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు అవధూత గంగాధర్, దాసరి మారుతి, పారిపెల్లి రాజ్‌కుమార్, కంచెట్టి లక్ష్మీ నారాయణ, బడాల సంతోష్, పారిపల్లి బీనీల్, అంగూరి గణేష్‌గౌడ్, సైరి ప్రశాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే బాజిరెడ్డి పరామర్శ



**ప్రజాపక్షం/జక్రాన్‌పల్లి :** మండల బీఆర్ఎస్ అధ్యక్షులు నట్ట భోజన్న తమ్ముడు నిఖిల్ (35) వారం రోజుల క్రితం గుం డెపోటుతో మృతి చెందగా వారి కుటుంబాన్ని రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గురువారం పరామర్శించి బాధిత కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాజిరెడ్డి వెంట ధర్పల్లి మాజీ జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, డిచ్‌పల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు శక్కరికొండ కృష్ణ, నీరడి పద్మారావు, జక్రాన్‌పల్లి మాజీ ఎంపీపీ ఢీకొండ శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, నారాయణపేట మాజీ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపిటీసీ సతీష్, జక్రాన్‌పల్లి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు అఖిలేష్‌యాదవ్, కొలిప్యాక్ సొసైటీ మాజీ చైర్మన్ గణేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ డిష్ బాలయ్య, చింత మహేష్, సంజీవ్, వసుంధర, భోజన్న తదితరులున్నారు.

### నానో యూరియాపై అవగాహన కల్పించిన మండల వ్యవసాయాధికారి

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** కాగజ్‌నగర్ మండలంలోని ఆరెగూడ, కడంబా గ్రామంలో మండల వ్యవసాయాధికారి రామకృష్ణ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా రైతులకు నానో యూరియాపై అవగాహన కల్పించారు. రైతులు నానో యూరియాపై దృష్టి సారించాలని తెలిపారు. పంట దిగుబడి పెరుగుతుందని అన్నారు. అధిక మోతాదులో ఎరువులు వాడి భూసారం కోల్పోవద్దని రైతులకు సూచించారు. నివృత్తి చేసుకోవాలని కోరారు. రైతులు ఈ సీజన్‌లో ఏఏ పంటలు సాగు చేశారో వాటి పూర్తి వివరాలను ఎఇఒలకు నమోదు చేసుకోవాలన్నారు.

## ఆదర్శ పాఠశాలలో పిజిటి పోస్టులకు దరఖాస్తు

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఇంటర్మీడియట్‌కు గంటల ప్రాతిపదికన బోధించేందుకు వృక్ష శాస్త్రంలో పిజిటి ఖాళీగా ఉందని ప్రిన్సిపాల్ దుర్గం మహేశ్వర్ గురువారం తెలిపారు. అభ్యర్థులు ఎంఎ వృక్షశాస్త్రంతో పాటు బిఇడి అర్హత కలిగి ఉండాలని చెప్పారు. ఆంగ్ల మాధ్యమంలో బోధించగల అభ్యర్థులు ఈనెల 12 నుండి 15 వరకు సాయంత్రం 4 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 8106512531 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరికలు..



**ప్రజాపక్షం/నేరడిగొండ:** భోథ్ నియోజకవర్గ కాం గ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్,ఆధ్వర్యంలో మంత్రి జూపల్లి చేతులమీదుగా కుమారి పిఏసిఎస్ చైర్మన్ మందుల రమేష్,ఆయన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యమే ఉంటుందనే ఉద్దేశంతో చేరడం జరిగిందని అన్నారు.అన్నదాతలకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే మేలు జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో మెడికల్ క్యాంప్



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని కస్తూర్బా పాఠశాలలో లోకేశ్వరం ప్రాథమిక ఆసుపత్రి ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తెలియజేశారు.అలాగే పౌష్టికాహారం తీసుకోవాలని ప్రతిరోజు యోగా,సూర్య నమస్కారాలు చేస్తే ఆరోగ్యంగా ఉంటారని మరిన్ని సలహాలు తెలియజేశారు.

## పీజీ సెట్ ఫలితాల్లో 5వ ర్యాంకు

**ప్రజాపక్షం/లక్ష్మణచందా :** దీక్ష డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థి గుర్రం వంశీకృష్ణ పీజీ సెట్ ఫలితాల్లో ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్‌లో రాష్ట్రస్థాయి ఐదవ ర్యాంకు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ మెంగ శ్రీధర్ తెలిపారు.వంశీకృష్ణ పదవ తరగతి వరకు జిల్లా పరిషత్ హై స్కూల్ వడ్యాల్,ఇంటర్ రెసిడెన్షియల్ కళాశాల బెల్లంపల్లి లో విద్యను అభ్యసించడం జరిగింది.రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థిని కంప్యూటర్ సైన్స్ అధ్యాపకుడు లక్ష్మణ్ కళాశాల డైరెక్టర్ వెంకట్ రెడ్డి అభినందించారు.వడ్యల్ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

## పల్లెప్రకృతి వనాలను పట్టించుకోని అధికారులు?



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఎండాకాలంలో గాలికోసం వేచి చూస్తాం రెండు సెకన్లు గాలివచ్చినా స్వర్గంలో తేలినట్లుంటుంది.గ్రామాలలో చల్లటి గాలికోసం ఎదురు చూడాల్సి వస్తోంది.దీనికి కారణం ఎవరుఅని ఎల్లారెడ్డి పేట గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.ఎక్కడ చూసిన బురదమయంగాను,ఉక్కపోత,పరిశుభ్రత లోపంతో దోమల బెడదతో చాల ఇబ్బందికర పరిస్థితులు ఎదురుకోవాలసి వస్తుందని అక్కడే ఉన్న క్రీడా మైదానం విద్యార్థులు అంటున్నారు.చుట్టు మైదానం రోడ్డు మొత్తం బురదమయంగా ఉండటంతో ఆటలు ఆడుకోవడం.కబడ్డీ,క్రికెట్,వాలీబాల్ ప్రాక్టీస్ చేసేవాళ్ళకు కష్టంగా మారుతోంది.మరికొంత మంది వాకింగ్ చేసే వారు కూడా నానాఅవస్థలు ఎదుర్కొంటున్నామని చెపుతున్నారు.ప్రభుత్వాలు చేయాల్సింది ఏమిటని చేస్తుంది ఇప్పుడు ఏమిటని ప్రశ్నిస్తున్నారు.వనసంరక్షణను గాలికి వదిలేస్తున్నరని నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది.పంచాయితీల నిర్లక్ష్య వైఖరి కనిపిస్తుందని తేటతెల్లమవుతోంది.సంబంధిత అధికారులు పట్టించుకుని ఆహ్లాద వాతావరణాన్ని ఏర్పరచాలని అన్నారు.బురద స్థలంలో చుట్టుమొరం పోయించాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.లేదంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని స్పష్టం చేస్తున్నారు.దోమలతో తీవ్ర జ్వరాలు సంభవిస్తున్నాయని అధికారులు తమమొరను మీడియా ద్వార విన్నవించుకున్నారు.

## ఇంద్రకరణ్‌కు బాసర అభివృద్ధిపై మాట్లాడే అర్హత లేదు

**ప్రజాపక్షం/భైంసా :** మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నిన్న మంత్రి జూపల్లి వెంట బాసరకు వచ్చారని,ఆయనకు బాసర అభివృద్ధిపై మాట్లాడే అర్హత లేదని బిజెపి జిల్లా నాయకులు చిన్నారెడ్డి,బిజెపి మండలాల అధ్యక్షులు సాయినాథ్ పటేల్,నవీన్,సిరం సుష్మారెడ్డి,లక్ష్మారెడ్డి,భైంసా పంట్టణ అధ్యక్షుడు రావుల రాము ప్రశ్నించారు.గురువారం భైంసా లోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.గత పది సంవత్సరాలుగా దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న ఇంద్రకరణ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి బాసర అభివృద్ధికి చేసింది ఏమి లేదన్నారు.నిర్మల్ నియోజకవర్గంలో అడెల్లి ఆలయాన్ని అభివృద్ధి చేసి భారతదేశంలో ఉన్న ఏకైక సరస్వతీ మాత ఆలయాన్ని అభివృద్ధి చేయకపోవడం సిగ్గుచేటన్నారు.గతంలో కేటాయించిన 50 కోట్ల రూపాయల నిధుల ను ఎందుకు ఖర్చు చేయలేదని ప్రశ్నించారు.పదేళ్లపాటు ప్రభుత్వంలో ఉండి చేయలేని వారు అధికారం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరి మంత్రి వెంట తిరిగి అధికార దర్పం ప్రదర్శించడానికి మళ్లీ ప్రయత్నిస్తే ముధోల్ నియోజకవర్గ ప్రజలు ఊరుకోరన్నారు.అభివృద్ధిపై పట్టింపులేని నాయకులకు నియోజకవర్గంలో తిరిగి అర్హత లేదన్నారు.ఆలయ అభివృద్ధి కి నిధులు మంజూరు చేయకపోతే అడుగడుగునా అడ్డుకుంటామన్నారు.బాసరకు జరిగిన అన్యాయంపై అసెంబ్లీలో ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ పలుమార్లు వివరించడం జరిగిందన్నారు. ఇకనైనా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తన తీరు మార్చు కోవాలన్నారు.బాసర ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పటేల్ నాయకత్వంలో పోరాట బాట పడుతామన్నారు.

## అకాడమిక్ క్యాలెండర్‌ను అమలు చేయాల్సిందే

**జిల్లా విద్యాశాఖ అధికారి డి.భోజన్న**



**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ :** నిర్మల్ అర్బన్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న కాంప్లెక్స్ సముదాయ సమావేశాలను జిల్లా విద్యాశాఖ అధికారి డి.భోజన్న సందర్శించారు. ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. అన్ని పాఠశాలల్లో అకాడమిక్ క్యాలెండర్‌ను తప్పనిసరిగా అమలు చేయాలని,దాని ప్రకారం విద్యార్థులకు ప్రత్యేక పీరియడ్‌ల ద్వారా వ్యాయామ విద్యను అందించాలని సూచించారు.అలాగే,అన్ని పాఠశాలల్లో క్రీడా పరికరాలను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాలని, విద్యార్థులకు ఆటలు ఆడించడంతోపాటు, ఆటల నియమాల పట్ల అవగాహన కల్పించాలని తెలియజేశారు.అనంతరం ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులను కలిసి వారికి పరీక్షలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని సలహా ఇచ్చారు.ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.విద్యార్థులంతా ఒక ప్రత్యేక ప్రణాళికను ఏర్పరచుకుని,ప్రత్యేక తరగతులకు హాజరు కావాలని ఆయన కోరారు.చివరగా,పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమై విద్యా కార్యక్రమాల అమలు,విద్యార్థుల ప్రగతి, ఎఫ్ఆర్ఎస్ హాజరు,మధ్యాహ్న భోజనం వంటి అంశాలపై సమీక్షించి,వారికి అవసరమైన దిశా నిర్దేశం చేశారు. ఏఎంఓ నరసయ్య,పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు మధుసూధన్ పాల్గొన్నారు.

## 'అమ్మ ఆదర్శ'కార్మికులకు జీతాలు చెల్లించాలి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పథకం కింద నియమితులైన సర్వీస్ పర్సనల్ (స్వీపు),కార్మికులకు నెలనెలా సకాలంలో జీతాలు చెల్లించాలని స్వీపు కార్మికుల జిల్లా అధ్యక్షుడు మారుతి డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కలెక్టరేట్ లో డీఈవో భోజన్నకు వినతిపత్రం అందజేసిన సందర్భంగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.2016 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో తాము పనిచేస్తున్నప్పటికీ,తమ సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని మారుతి ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలలోని గదులు, మరుగుదొడ్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో తాము కీలక పాత్ర పోషిస్తున్నామని,తమ సేవలను గుర్తించాలని కోరారు.కార్మికుల జీతాలను నెలనెలా బ్యాంకు అకౌంట్ ద్వారా చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా ,పాఠశాల విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి కార్మికుడికి కనీస వేతనం పెంచాలని,12 నెలల పని కల్పించాలని మారుతి కోరారు.ప్రతి కార్మికుడికి యూనిఫామ్,ఐడీ కార్డుతో పాటు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. చిన్న సాయన్న, పోశెట్టి, కవిత, మల్లేష్, మారుతి, భోజన్న, లక్ష్మి , చంద్రకాంత్, పాండురంగ, తదితరులు పాల్గొన్నారు.

## గనుల్లో పర్యావరణ తనిఖీ




**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ఆర్‌కె 5, ఆర్‌కె 8 గనుల్లో పర్యావరణ అనుమతుల నిబంధనల అమలు పరిస్థితిని మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ జి కె. తరుణ్ కుమార్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్, కార్పొరేట్ జీఎం (ఎన్విరాన్మెంట్) బి. సైదులుతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ప్లాంటేషన్, బలరాం వనం, ఇంకుడు గుంతలు, ఫిల్టర్ బెడ్స్, నస్పూర్ కాలనీ సేవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, ఏరియా వర్క్‌షాప్ ఎఫ్లుయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను పరిశీలించి మొక్కలు నాటారు. అనంతరం తరుణ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణలో ముందంజలో ఉందని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించాలన్న దిశగా మరింత కృషి చేయాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం సత్యనారాయణ, ఏజెంట్లు రాజేందర్, శ్రీధర్, అధికారులు ఆనంద్ కుమార్, రవీందర్, శ్రీహరి నారాయణ, తిరుపతి, సుధీర్ కుమార్ ఝా, సిహెచ్. శ్రీనివాస్, హను

## బిసిలకు ప్రాధాన్యత ఇవ్వరేమి?

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ఇటీవల బీజేపీ రాష్ట్ర కార్యవర్గంలో బీసీ నాయకులకు తగిన ప్రాధాన్యత కల్పించకపోవడంపై నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పార్టీ ప్రారంభం నుండి పనిచేస్తున్న వారికి పదవులు ఇవ్వకపోవడం దారుణమనిఆయన అన్నారు.అన్ని రాజకీయ పార్టీలు బీసీ నాయకులను కేవలం జెండాలు మోయడానికి మాత్రమే వాడుకుంటున్నారని,కానీ పదవులు ఇచ్చే విషయంలో మాత్రం పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీలో కూడా బీసీ నాయకుల పరిస్థితి అలాగే ఉందని,వారికి కార్పొరేషన్ పదవులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.బీసీ నాయకులను విస్మరించడం అంటే బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని చంద్రశేఖర్ స్పష్టం చేశారు.రాజకీయ పార్టీలు బీసీ నాయకులను కూరలో కరివేపాకులా వాడుకుంటున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు.

## మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్‌కు డిసిసి అధ్యక్షుడు పరామర్శ

**ప్రజాపక్షం/లక్ష్మణ చందా :** నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ వాళ్ళ నాన్న ఈటల భూమన్న నిన్న స్వర్గస్తులయ్యారు.ఈ విషయం తెలుసుకున్న డిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు గురువారం ఉదయం లక్ష్మణచందా మండలం కేంద్రానికి చెందిన ఎఎంసీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించారు.భూమన్న మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.శ్రీహరిరావు తో పాటు నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ఒడ్నాల రాజేశ్వర్,నిర్మల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్,మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్ లక్ష్మణ చందా మాజీ సర్పంచులు అట్ల రామిరెడ్డి బిట్లింగ్ నారాయణ మాజీ వైస్ ఎంపీపీ కొండు నరేష్ రెడ్డి,రాజేశ్వర్ సిరిపురం నాగేష్ ఆత్మ డైరెక్టర్లు సమ్మెట రవి ఠాకూర్ కిరణ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకరి సురేష్ బిట్లింగ్ రజినీకాంత్ అజ్జర్ తో పాటు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## దిలావర్‌పూర్ నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** దిలావర్‌పూర్ మండలంలో గురువారం రోజున నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో వివిధ ప్రతికలకు చెందిన సీనియర్ జర్నలిస్టులు కీలక పదవులకు ఎన్నికయ్యారు.అధ్యక్షులుగా మచ్చేందర్(నమస్తే తెలంగాణ),ప్రధాన కార్యదర్శిగా పోశెట్టి (ఆంధ్రజ్యోతి),గౌరవ అధ్యక్షుడిగా విజయ్ రాజ్(ఈనాడు),గౌరవ సలహాదారులుగా వెంక గారిభూమయ్య(ప్రజాపక్షం)రామ్ సాగర్(సాక్షి),సిద్ధార్థ(శనార్తి తెలంగాణ),డి.యోగేష్ కుమార్(క్యాపిటల్ ఇన్ఫర్మేషన్,వెన్నెల వాక్కు), కోశాధికారిగా సుఖేష్(ఆంధ్రప్రభ),కార్యవర్గ సభ్యులుగా భోజన్న(ప్రజాపక్షం), ముత్యం(క్యాపిటల్ ఇన్ఫర్మేషన్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఐసిడిఎస్ సిడిపిఒగా శ్రీలత బాధ్యతల స్వీకారం

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో గా శ్రీలత బాధ్యతలు స్వీకరించారు.ఇది వరకు ఐసీడీఎస్ సూపర్వైజర్ గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీలత,ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గురువారం సీడీపీవోగా అదనపు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలోని ఆయా అంగన్వాడీల్లో టీచర్లు సమయ పాలన పాటించి, చిన్నారులకు గర్భిణీ,బాలింతలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు.వర్షాకాలం దృష్ట్యా అంగన్వాడీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కిచెన్ గార్డెన్ లను పెంపొందించాలని అన్నారు.

## అంగన్వాడీ ఆయాలకు చీరల పంపిణీ



**ప్రజాపక్షం/ముధోల్ :** నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని లోకేశ్వరం,బాసర,తానూర్,ముధోల్ మండలాల అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న ఆయాలకు ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో సరోజిని గురువారం సంబంధిత శాఖ చీరలను పంపిణీ చేసింది. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ అంగన్వాడీల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ఆయాల కు రెండు జతల చీరలను పంపిణీ చేసిందన్నారు.ప్రాజెక్టు పరిధిలోని 180 సెంటర్‌లకు గాను 360 చీరలు వచ్చినట్లు తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే ఆయాలు యూనిఫామ్స్ ధరించి విధులకు హాజరు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్‌నల్ల విజయ్,సూపర్వైజర్లు అనిత, వీణ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## మాజీ పిఎసిఎస్ డైరెక్టర్‌కు పరామర్శ

**ప్రజాపక్షం/లోకేశ్వరం:**మండలంలోని పూస్పూర్ గ్రామానికి చెందిన మాజీ పీఏసిఎస్ డైరెక్టర్ సుంకరి పెద్ద లక్ష్మ న్ ఆనారోగ్యంతో భాధపడుతున్నా విషయం తెలుసుకుని గురువారం రోజున లక్ష్మ ణ్ ఇంటికి వెళ్లి పరమర్శించిన ఉమ్మడి ఆదిలాబాద్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోలం శ్యాంసుందర్ బిఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యామ్ సుందర్ పరామర్శించి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్,నాయకులు అనిల్, సందీప్, లక్ష్మ ణ్, సుధాకర్ పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**ప్రజాపక్షం/సారంగాపూర్:** సారంగాపూర్ మండలం చించోలి(బి) అర్బన్ పార్క్ లో అటవీశాఖ అమరవీరుల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్మల్ అటవీ శాఖ అధికారి షేక్ ఆదం నాగిని మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు మరువలేనివని పేర్కొన్నారు. అటవీ పరిరక్షణలో అటవీ సిబ్బంది ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌ఆలు రామకృష్ణారావు, మనీతా రాథోడ్, రమేష్ రాథోడ్, అవినాష్, నజీర్ ఖాన్ పాల్గొన్నారు.

# విద్యా కార్యక్రమాల పర్యవేక్షణ తప్పనిసరి



**ప్రజాపక్షం / మంచిర్యాల :** ప్రభుత్వం విద్యాశాఖకు పెద్దపీట వేస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అందించే కార్యక్రమాలు ప్రతివారికి చేరేలా మండల విద్యాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉందని పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కె. సత్యనారాయణ రెడ్డి తెలిపారు. మంచిర్యాల జిల్లా డిసిఇబి కార్యాలయంలో జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్యతో కలిసి గురువారం మండల విద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, ఏ పాఠశాలలోనైనా సమస్యలు ఉంటే వెంటనే జిల్లా విద్యాధికారికి తెలియజేయాలని సూచించారు. ఎఎక్స్‌ల్, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా, డిజిటల్ లెర్నింగ్ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యేలా మండల విద్యాధికారులు ప్రతిరోజూ రెండు పాఠశాలలను తప్పనిసరిగా సందర్శించాలని ఆదేశించారు. డిఇఒ యాదయ్య మాట్లాడుతూ ఆర్‌జెడి సూచనలను కచ్చితంగా అమలు చేయాలని మండల విద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 18 మండలాల విద్యాధికారులు, డిసిఇబి సెక్రటరీ మహేశ్వర్ రెడ్డి, అసిస్టెంట్ సెక్రటరీ వేణుగోపాల్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, జిల్లా సైన్స్ అధికారి రాజగోపాల్ పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మోర్తాడ్ మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి సమ్మిరెడ్డి మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే భాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని తెలిపారు. రేపటి భావితరాలకు ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం లు, అన్నీ పాఠశాలల హెచ్ఎం లు, ఉపాధ్యాయులు, పిఆర్‌టియు మండల అధ్యక్షులు ప్రగతి కుమార్, కార్యదర్శి రాములు, యుటిఎఫ్ అధ్యక్షులు దండు గంగాధర్, కార్యదర్శి బాలరాజు, ఎస్సీ, ఎస్టీ యూనియన్ అధ్యక్షులు రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి రవీందర్, తపస్ అధ్యక్షులు రవ ఇ, ఎస్‌జిటి యూనియన్ అధ్యక్షులు మధుసూధన్ రావు, వివిధ సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందించాలి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** విద్యార్థులకు విలువలతో క్రమశిక్షణతో కూడిన విద్యనందించాలని ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ అన్నారు. గురువారం రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లాశాఖ పక్షాన ఘనంగా సన్మానించామని, ఇటీవల జరిగిన పదోన్నతుల్లో మోపాల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా నియామకం పొందినక ప్రసాద్, స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన శ్రీమన్నారాయణచారి విరాట్, ఝాన్సీ, లక్ష్మ ణ్‌లను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మోపాల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు నియామకం పొందిన ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో క్రమశిక్షణతో కూడిన విద్యనందించాలని కాంప్లెక్స్ సమావేశంలో అర్థవంతమైన చర్చ జరగాలని అది ఉపాధ్యాయులకు, విద్యార్థులకు లాభసాటిగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణారెడ్డి, ప్రవీన్‌కుమార్, టిపిటిఎఫ్ జిల్లా బాధ్యులు సత్యనారాయణ, పిఆర్‌టీయు బాధ్యులు గోపాల్, మోపాల్ కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాఓ పని చేస్తున్న ఇంగ్లీష్, హిందీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తిచేయాలి

### జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్



**ప్రజాపక్షం/కుంటాల :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని డి.పి ఓ శ్రీనివాస్ అన్నారు.గురువారం మండలంలోని లింబా(కె), విట్టపూర్ గ్రామాలలో ఏర్పటు చేసిన సమావేశం లో లబ్దిదారులు, కమిటీ సభ్యులతో మాట్లాడారు.గ్రామంలో ఏర్పటు చేసిన సమావేశం లో లబ్దిదారులు,కమిటీ సభ్యులతో మాట్లాడారు.గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని,ఇప్పటి వరకు ఎంత మేర నిర్మాణ పనులు జరిగాయని,నిర్మాణపు పనులు జరిగినంతవరకు లబ్దిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనా లబ్ధిదారులు సకాలంలో వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అల్లాడి వనజ,ఎంపీఓ రహీం, ఏపీఓ గట్టుపల్లి నవీన్, కమిటీ సభ్యులు,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తుల పంపిణీ

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జనగాం జిల్లాలో జరిగే 44వ రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ బాలుర, బాలికల బాల్‌బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్‌కు ఉమ్మడి జిల్లా తుది జట్టును ఎంపిక చేయటం జరిగిందని బాల్‌బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్ తెలిపారు. జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా జడ్పీహెచ్ఎస్ ఇందల్వాయి గ్రౌండ్‌లో బాలురకు, బాలికలకు జడ్పీహెచ్ఎస్ మోర్తాడ్‌లో సన్నత శిబరాన్ని నిర్వహించి తుది జట్టును ఎంపిక చేయటం జరిగింది. ఎంపికైన క్రీడాకారులకు కామారెడ్డి జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ సంఘ అధ్యక్షులు ఎల్.నర్సింగ్‌రావు క్రీడా దుస్తులను అందజేశామన్నారు. బాలుర విభాగంలో సాయినాథ్, హర్షిత్, శ్రీమన్, శ్రీరోహన్, అమర్, నాగచైతన్య, ఈశ్వర్, లోకేష్, సాయిరాం, రిషికేష్, బాలికల విభాగంలో రితిక, వైష్ణవి, సహస్ర, సంజన, నవీనా, నందిని, మనస్విని, నౌషీన్, నవీన, స్వప్న ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి రాజేశ్వర్, కార్తీక్, ఇందల్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోత్కురు నవీన్‌గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రామి రెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మీనాథం, గోపి, శ్యాంరావు, గ్రామయువకులు సత్యనారాయణ, శేఖర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## నగర పాలక సంస్థ టౌనింగ్ ప్లానింగ్ విభాగం పనితీరుపై సమీక్ష

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నగర పాలక సంస్తలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, ఎల్‌ఆర్‌ఎస్ రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన క్రమబద్ధీకరణ ప్రొసిడింగ్స్ అందించాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిఅన్నారు. గురువారం నగరపాలక సంస్తలో టౌన్ ప్లానింగ్ విభాగం పని తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో కలెక్టర్ సమావేశమై నూతన భవన నిర్మాణాలకు అనుమతులు, క్రమబద్ధీకరణ, అక్రమ కట్టడాలపై చేపట్టిన చర్యలు తదితర వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత ఫైళ్లను తనిఖీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్త కమిషనర్ దిలీప్ కుమార్, అదనపు కమిషనర్ రవి బాబు, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## ముప్ప గంగారెడ్డికి సన్మానం

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్:** మార్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర తెలంగాణ వ్యవసాయ మార్కెట్ ఫోరం చైర్మన్‌గా ముప్ప గంగారెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కార్యాలయంలో పుష్పగుచ్ఛం, శాలువతో సత్కరించామన్నారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు కమల్ యునాని, సెక్రటరీ మల్లేష్‌యాదవ్, కోశాధికారి రాజేందర్, సభ్యులు సాయికుమార్, సత్యనారాయణ, కాళిదాసు పాల్గొన్నారు.